ప్రైయివేట్ ఫ్యాక్టరీ నుంచి 15 లక్షల రూపాయల పరిహారం

● బాధిత కుటుంభానికి అండగా పోరాడిన మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని తనను నమ్ముకొన్న వైసిపి కార్యకర్తలకు సమస్య వస్తే ఎంతదాకైనా పోరాడుతారని మంత్రి రోజమ్మ మరోమారు నిరూపించారు. తాజాగానగరిమండలంఅయనంబాకం గ్రామానికి చెందిన మురగారెడ్డి కూతురు కె.యువశ్రీ (23) విషయంలో ఆమెకు న్యాయం జరిగేలా రోజమ్మ కృషి చేశారు .వివరాల్లోకి వెళితే: యువశ్రీభర్తనాయుడుపేటలోని గ్రీన్‌టెక్ అనే ప్రైయివేట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. వీరికి ఆరునెలల పసిబాబు కూడా ఉన్నాడు.గత ఫిబ్రవరి నెల18న ఆయన ఫ్యాక్టరీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు అక్కడే మరణించారు ఫ్యాక్టరీలో తన భర్త మరణించిన విషయాన్ని ఆమె మంత్రి రోజమ్మ దృష్టికి తీసుకు వచ్చారు చిన్న వయస్సులో భర్తను కోల్పోయి ఆరునెలల బిడ్డతో వీదిన పడ్డ యువశ్రీకి పరిహారం ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని రోజమ్మ డిమాండ్ చేశారు తనకున్న రాజకీయ, వ్యక్తిగత పలుకుబడిని ఉపయోగించి యాజమాన్యంతో పోరాడి ఆమెకు 15 లక్షల రూపాయలు పరిహారం వచ్చేలా చేశారు ఫ్యాక్టరీ ఇచ్చిన 15లక్షల పరిహారాన్ని, ఈరోజు రోజమ్మ ఇంటి వద్ద బాదిత కుటుంభానికి ఆమె చేతులమీదుగా చెక్కు రూపంలో అందించారు భర్తను కోల్పోయి, పసిబిడ్డతో దిక్కుతోచని స్థితిలో ఉన్న నాకష్టాన్ని అర్థం చేసుకొని, పలు మార్లు ఫ్యాక్టరీ యాజ మానంతో సంప్రదింపులు జరిపి నాకు 15లక్షలు ఇప్పించి ఆర్థికంగా ఆదుకొన్న రోజ మ్మకు, సోదరు డు రాంప్రసాద్ రెడ్డికికృతజ్ఞతలు! ఆమెచేసిన మేలు ఎప్పటికీ మరిచిపోలేము" అంటూ యువశ్రీ పేర్కొన్నారు.

అపుస్మా ఆధ్వర్యంలో అన్నదానానికి 13 టన్నుల కూరగాయలు వితరణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, తిరుచానూరు అమ్మ వారి అన్నదానానికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఏయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) గుంటూరు జిల్లా అధ్యక్షులు బొంతు పోతిరెడ్డి మరియు అపుస్మా నాయకులు డాక్టర్ ఎన్ .విశ్వనాథ్ రెడ్డి,బీ.రవీంద్ర రెడ్డి,విశ్వ చందన్ రెడ్డి,నవోదయ స్కూల్ రాంబాబు ఆధ్వర్యంలో తులసిదాసర్ మట్టం సౌజన్యంతో లక్ష ఎనభై వేల రూపాయల విలువ గల పద మూడు(13) టన్నుల కూరగాయలను గురువారం ఉదయం వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తిరుమల అన్నదాన సత్రానికి పది టన్నుల కూరగాయలను గత 4 సంవత్సరాలనుండి వితరణ తమ ఆధ్వర్యంలో చేస్తున్నట్లు, ఈ సంవత్సరం తిరుమలతో పాటు తిరుచానూరు అమ్మవారి అన్నదాన సత్రాలకు కలిపి 13 టన్నుల కూరగా యలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్ర మంలో సంకల్ప సేవా సమితి అధ్యక్షులు రాజారెడ్డి, టీటీడీ క్యాంటిన్ సూపరెండెంట్ ఉషారాణి, క్యాంటిన్ సూపర్వైజర్ టి. శ్రీనివాసన్, హెడ్ కుక్ రామూర్తి తదితరులు ఉన్నారు.

ఏ బ్లాక్‌లో నీటి కోసం విద్యార్థుల అవస్థలు

విశాలాంధ్ర - తిరుపతి : అభివృద్ధికి మారు పేరు అని చెప్పుకునే ఎస్వి యూనివర్సిటీ ఉన్నత అధికారులారా ఒకసారి ఏ బ్లాక్ విద్యార్థుల కష్టాలు చుడండి.. బండి చలపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిస్థానిక తిరుపతి లోని ఎస్వి యూనివర్సిటీ ఏ బ్లాక్ విద్యార్థులు ఈ రోజు ఉదయం నుంచి నీటి సమస్యతో అనేక ఇబ్బందులు పడుతుంటే యూనివర్సిటీ అధికారులు మాత్రం చూసి చూడట్లు వున్నారు,వాటర్ లేక స్నానలు చేయలేక లెటిన్‌కి బయట పోలేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతుంటే ఉదయం వాటర్ ఆగిపోతే సాయంత్రం ఏడు గంటలకు ఒక టాంకర్ తో విద్యార్థులని బకెట్లు తెచ్చుకోమని రోడ్ పైన కదా ప్రజలు ఇబ్బంది పడుతున్నారో అంత కన్నా ఘోరంగా ఏ బ్లాక్ విద్యార్థుల దుస్థితి ఉందని తెలియ చేసారు, సమస్య పరిస్కారం కోసం రేపు ఏడి బిల్డింగ్ ముందు ఏఐఎస్ఎఫ్ అద్వర్యం లో విద్యార్థులని కలుపుకొని ధర్నా నిర్వహిస్తామని తెలియ చేశారు.

ఐటీ, జీఎస్టీలు తప్పక ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ వి.శివరామకృష్ణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు ఐటి, జీఎస్‌టిల సమర్పణలను ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ వి.శివరామకృష్ణ తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం గ్రాండ్ సమావేశ గదిలో పట్టణంలోని వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులుతో ఇన్కమ్ టాక్స్ శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి జిల్లా ఇన్‌కమ్ టాక్స్ అధికారి వి.శివ రామ కృష్ణ మాట్లాడుతూ మీ ఆదాయపు పన్ను రిటర్న్ ప్రభుత్వం ఇప్పుడు ఎంతో సులభతరంగా చేసిందని, మీ ఆడిటర్ల ద్వారా రిటర్న్ ప్రభుత్వం చెప్పిన నిబంధనలకు లోబడి త్వరత గతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. కరోనా తర్వాత చాలా మార్పులు వచ్చిందని, దానికి తగినట్టు ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ సూర్య బాబు నాయక్, మల్లికార్జున్, ఆడిటర్,పట్టణంలోని వివిధ విభాగాల వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగస్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో రెండు నామినేషన్లు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లె, బొక్కిసంపాళెంలో ఖాళీ అయిన రెండు వార్డులకు చివరి రోజైన గురువారం ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. జగ్గరాజుపల్లె 5వ వార్డుకు వై.బుజ్జమ్మ, బొక్కిసపాళెం 2వ వార్డుకు డి.నాగూరమ్మ నామినేషన్లు వేశారు. ఈ రెండు చోట్ల పోటీ లేక పోవడంతో ఈ రెండు వార్డులు ఏకగ్రీవం కానున్నాయి.

విజ్ఞాన విహంగం కార్యక్రమ నివేదిక

విశాలాంధ్ర - చంద్రగిరి : విజ్ఞాన విహంగం కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశ్యం తక్కువ ధర బోధనా పరికరాలను ఉపయోగించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు భౌతిక శాస్త్ర ప్రయోగాలలో పాఠశాల ఉపా ధ్యాయులను రిసోర్స్ పర్సన్‌లుగా అభివృద్ధి చేయడం. ఈ కార్యక్రమాన్ని శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, న్యూ ఢిల్లీ స్పాన్సర్ చేసింది. ఈ కార్యక్రమం 8 నుండి 10 ఆగస్టు 2023 వరకు నిర్వహిం చబడింది. విజ్ఞాన విహంగం కార్యక్రమం సంబం ధిత ఉన్నతాధికారులతో ప్రారంభోత్సవ కార్యక్ర మంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సిఎంఓ సురేష్, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, ఆపోస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ సారధి, ఎపిఎస్‌జిసి హరీష్ శంకర్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగరాజ రామారావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారధి, డా.బి.ఎం. సతీష్, డీన్, మోహన్ బాబు విశ్వవిద్యాలయం మరియు శ్రీ బి. రవిశేఖర్ డిఎఫ్ఓ అతిథులుగా హాజరయ్యారు. తక్కువ ఖర్చుతో కూడిన బోధనా పరికరాలతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల పరిజ్ఞానాన్ని పెంపొం దించడానికి, ప్రముఖ రిసోర్స్ పర్సన్లు ప్రొఫెసర్ సి.కె. జయశంకర్ విద్యార్థులకు బోధించడానికి విలువైన చిట్కాలు మరియు షార్ట్‌కట్ పద్ధతులను అందించారు. మరియు సైన్స్ తరగతుల పాఠ్య పుస్తకాలలో కొన్ని సాంకేతిక రకం తప్పులను హైలైట్ చేశారు. నౌషాద్ అలీ మరియు డాక్టర్ జి. సురేష్ బాబు మొబైల్ యాప్స్ ద్వారా తక్కువ ఖర్చుతో కూడిన టీచింగ్ ఎయిడ్స్ మరియు ప్రయోగాలను వివరించారు. పాల్గొన్న ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఎంసి/డిసి మోటార్లు అలాగే జనరేటర్లపై ఆచరణాత్మకంగా శిక్షణ పొందారు. ఐడియా ల్యాబ్‌లో 3డి ప్రింటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం రోజువారీ జీవితంలో సైన్స్ ఎలా ఇమిడి ఉంటుందో ఉపాధ్యాయులకు కూడా అవగాహన కల్పించింది.ఈ కార్యక్రమాన్ని ఎంబి విశ్వ విద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగం మరియు రసాయన శాస్త్ర విభాగం యొక్క బోధనా సిబ్బంది నిర్వహించారు. విజ్ఞాన విహంగం కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించారు.

భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపై ఇంటింటికీ కురుగొండ్ల

విశాలాంధ్ర - తిరుపతి: గురువారం తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం 20వ వార్డ్, అరవపాలెం నందు తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు సూచనలు మేరకు వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది20వ వార్డ్ ఆరవపాలెంలో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజలకు వివరించడం జరిగింది.కురుగొండ్ల రామకృష్ణ మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి 1,22,000 రూపాయలు అందబోతుందన్నారు.

------ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ------

నులుపురుగులను నులిమేద్దాం

నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయండి

● జిల్లా ఇంఛార్జి కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డి.కె.బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బైరాగిపట్టెడ ఎం.జి.ఎం. హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్‌డే)లో భాగంగా ఆరోగ్య వంతమైన పిల్ల కోసం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లలు నులిపురుగుల బారిన పడ దం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం, వారి ఎదుగుదల మీద తీవ్ర మైన ప్రభావం చూపుతాయని దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడు తుందని అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపు నొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఇలాంటి పరిస్థి తులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంను జిల్లాలోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, ఆశా, అంగన్వాడీ కార్య కర్తల ద్వారా పర్యవేక్షించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశా ఖాధికారిశ్రీహరి, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, అడిషనల్ డి.ఎం. హెచ్.ఓ అరుణసులోచన దేవి, డిఐఓ శాంత కుమారి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ హరినాథ్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి, ఎ.ఎన్. ఎంలు, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దోమల వ్యాప్తి అరికట్టడానికి ప్రజల సహకారం అవసరం : కమిషనర్

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు గురువారం తన కార్యాలయం నందు, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ దోమల వ్యాప్తికి అరికట్టడానికి ప్రజల సహకారం అవసరమని అన్నారు. నాయుడుపేట పురపాలక సంఘం నందు వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని, పట్టణంలోని అన్ని ప్రాంతాలలో దోమల నివారణ చర్యలు చేపట్టామన్నారు. లార్వాలు వృద్ధి చెందకుండా మురికి కాలువనందు దోమల నివారణకు మందులు పిచికారి చేస్తున్నామని తెలిపారు. మురికి కాలవలనందు మురుగునీరు నిలవ లేకుండా ప్రతి నిత్యము పట్టణంలోని 25 వార్డులలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.పట్టణ ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను, మురికి కాలువలలో వేయకుండా ఉండాలని కోరారు. ప్రజలు తమ ఇండ్ల వద్ద నీరు నిల్వ ఉండు ప్రదేశాలను, పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఈసందర్భంగా శ్రీనివాస రావు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆడికృతిక సందర్భంగా రూ. 21 లక్షలు ఆదాయం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని ఉట్లవారిపల్లి ఆనంద గిరిపై వెలసియున్న శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి 75వ ఆడి కృతిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 21 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి, ఈవో మునిశేఖర్ రెడ్డి లు తెలిపారు. వీటిలో హుండీ ద్వారా 13, 70,478 రూపాయలు, కళ్యాణోత్సవం చదివింపుల ద్వారా 7,330 రూపాయలు, సేవా టికెట్ల విక్రయం ద్వారా 3,75, 750 రూపాయలు, తలనీలాల వేలం ద్వారా 3,40,000 వేల రూపాయలు కొబ్బరిచిప్పల వేలం ద్వారా 4,000 రూపాయలు మొత్తం కలిపి 21,00,092 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

మేనకూరులో నాభూమి నాదేశం

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మండలంలోని మేనకూరులో కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు గురువారం నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా.జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలో స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ నా భూమి నాదేశం నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నా భూమి నా దేశం శిలాఫలకాన్ని జడ్పిటిసి సభ్యులు కట్ట జ్యోతిరెడ్డి ఎంపీడీవో శివప్రసాద్‌లు ప్రారంభించారు. వసుదకు వందనంలో భాగంగా 75 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దేశ ప్రగతి కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పంచాయతీ మట్టిని సేకరించి కలశంలో నింపి ఎంపీడీవో కార్యాలయానికి తరలించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్ర మంముగిసింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ సిహెచ్ సురేష్,కార్యదర్శి గోపాలయ్య, ఏపీవో షీలా, ఫీల్డ్ అసిస్టెంట్ మైలారి రమణయ్య, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర- నాయుడుపేట: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం నాయుడుపేట మండలం మేనకూరు ప్రాథమికోన్నత పాఠశాల లోని విద్యార్థులకు నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మేనకూరు సర్పంచ్ సి హెచ్ సురేష్,కార్యదర్శి గోపాలయ్య, ఏఎన్ఎం అనురాధ,ఎం పి హెచ్ కె గోపాల్,కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్,ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఎస్ విధానాన్ని వర్తింపజేయండి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జి సెంటర్ లో పనిచేస్తున్న గెస్ట్ మెంటర్లును, ఫుల్ టైం మెంటర్లుగా పరిగణించి, వారికి ఎంటీఎస్(మినిమం టైం స్కేల్) విధానంలో జీతాలు ఇవ్వాలని టీడీపీ చిత్తూరు పార్లమెంట్ టీఎన్ టీయూసీ అధ్యక్షులు రావిళ్ల మాధవనాయుడు కోరారు. ఈ మేరకు బుధవారం విజయవాడలోని కమిషనరేట్ కొలిజియేట్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో కమిషనర్ లేకపోవడంతో డిప్యూటీ డైరెక్టర్ శంకర్రావుకు అలాగే కమిషనర్ పీఏ వేణుగోపాల్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధివకాశాలను కల్పించి ఉన్నత లక్ష్యాల దిశగా తీర్చిదిద్దే గెస్ట్ మెంటర్లు కు నెలంతా పనిచేస్తే రూ.4 వేలు గౌరవ వేతనం ఇస్తున్నారని, వారి దగ్గర వెట్టిచాకిరీ చేయిస్తు కూడా ఇంతవరకు జీతాలు పెంచలేదని తెలి పారు. ఇప్పటికైన 4 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న గెస్ట్ మెంటర్లును శాశ్వత ప్రాతిపదికన తీసుకుని వారికి మినిమం టైం స్కేల్ విధానంలో జీతాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.ఆయన తో పాటు టిఎన్టీయూసీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు తెరణి జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కరాటే చంద్ర, టీఎన్ టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఆముదాల తులసీరాం తదితరు నాయకులు పాల్గొన్నారు.

మండలంలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆరోగ్య కేంద్ర పరిధిలోని 8 గ్రామ సచివాలయాలు,38 అంగన్వాడీ కేంద్రాలు 45 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో,ఒక జూనియర్ కళాశాలలో, ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినీ విద్యార్థులకు మందులు అందించడం జరిగింది .5367 మంది విద్యార్థులకు గాను 5205 మంది విద్యార్థులచే మందులు మిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎస్ ఉదయ్ కుమార్, డాక్టర్ ద్వైత, ఎంఈఓ. సరస్వతి, కళాశాల ప్రిన్సిపల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు,వైద్య సిబ్బంది, ఎన్జీవో మండలజ్ బాల రక్షా భారత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు నులిపురుగులు మందులు పంపిణీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని ఆగస్టు 10 జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఏఎన్ఎం ఆశ సమక్షంలో పిల్లలందరికీ భోజనం తర్వాత పంపిణీ చేయడం జరిగినది పిల్లలకు రక్షణ కొరకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రతి బిడ్డకి అందజేయడం జరిగినది ప్రతి బిడ్డ మాత్రను బాగా చప్పిరించి మరియు నమిలి తిన్న తర్వాత నీటిని తాగించడం జరిగినది ఇలా చేయడం ద్వారా పిల్లలలో కలిగే రక్తహీనతను మరియు పోషకాహార లోపాన్ని అరికట్టవచ్చు ఈ కార్యక్రమం కామరాజు నగర్ మరియు బలిజ స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ గీతాంజలి గోవిందపాలెం సచివాలయం శ్రీమతి భారతి దాసరిగుంట సచివాలయం ఆశా వర్కర్ రేవతి అంగన్వాడి టీచర్లు అంబిక శ్రీమతి ఈశ్వరి మరియు అంగన్వాడీ హెల్పర్లు అమ్ములు శ్యామల తదితరులు పాల్గొనడం జరిగినది.

పాము కాటుకు వ్యక్తి మృతి



విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని చెన్నప్పనాయుడు పేట గ్రామం నందు గురువారం సాయంకాలం సమాధి వెంకటసుబ్బయ్య (65) పంట పొలాల్లోకి వెళ్లి పంట పొలాలను చూసే సమయములో పాము కాటుకు గురైనాడు, పాము కాటు వేసింది అని తెలుసుకున్న అతను కుటుంబ సభ్యులతో చెప్పి హుటాహుటిన నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుని, మెరుగైన వైద్యం కోసం నాయుడుపేట వైద్య సిబ్బంది గూడూరుకు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అతని మీదే ఆధారపడి జీవించు ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందని స్థానికులు తెలియజేశారు.

నాదేశం నా భూమి కార్యక్రమం

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : నాదేశం నా భూమి కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, కుంట్రపాకం పంచాయితీ, తనపల్లి గ్రామ పంచాయితీలలో అమరవీరులను స్మరించుకుంటూ నేలతల్లికి వందనం చేస్తు ఆగ్రామ మట్టిని తీసి, దీపారాదన చేసి, జాతీయ జెండాకు వందనం సమర్పించి అమర వీరుల త్యాగాలను మననం చేసుకొని నేలతల్లి మట్టిని ఢీల్లీకి పంపుటకు కలశంలో ప్రతిష్టించడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచులు కె.సునీతారెడపద్మనాభ రెడ్డి, వెంకట నారాయణ, మురళీకృష్ణ, ఏపిడి పద్మలత, ఏపీఓ మమతారాణి, టెక్నికల్ అసిస్టెంట్ చలపతి, హరి, రాంబాబు, ఫీల్డ్ సిబ్బంది ఉపాధి కూలిలు, సచివాలయం సిబ్బంది పాల్గొని కలశంను మండలంకు సమర్పించడమైనది.

విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో సమీక్ష

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రగతి తెలిపేందుకే తల్లిదండ్రులతో సమీక్షించేందుకు తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయా పాఠశాలల పాఠశాల యాజమాన్య కమిటి పేర్కొంది. శ్రీకాళహస్తి మండలం ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించారు. 2023-2024 విద్యా సంవత్సరంలో ఎఫ్ ఏ వన్ పరీక్షల నిర్వహణ అనంతరం విద్యార్థుల ప్రగతిని తెలిపేందుకే పాఠశాలలో ఈ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు వారి సాధిస్తున్న ప్రగతి సమీక్షించేందుకే తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యా యులు ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగానే తల్లిదండ్రులకు సమావేశం నిర్వహణ అంశాలు ప్రాధాన్యత తెలియజేసి ఈ సమావేశానికి తల్లిదండ్రులందరూ హాజరయ్యేటట్లు పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకుంది. మండలంలో అక్కుర్తి, తొండమ నాడు, ముచ్చువోలు, వేలంపాడు, బివి పురం పట్టణాలలోని బాలుర బాలికల పాఠశాలలో, బాబు అగ్రహారం పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఎఫ్ఏ వన్ పరీక్షల్లో వారి పిల్లలు సాధించిన ప్రగతిని హాజరును ప్రగతి ధృవపత్రాల ద్వారా తల్లిదండ్రులకు అందించి వారికి పలు సూచనలు చేశారు. రాబోయే పరీక్షల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసుకోవలసిన ప్రణాళికలు గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, కృష్ణయ్య, జ్ఞానప్ప, రాజేశ్వరి, వెంకటరమణ, చంద్ర బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిఆర్పీలు ప్రదీప్ కుమార్, మునిమోహన్, దాన శేఖర్, సునీతదేవి, ప్రియ, స్వప్న, గాంధీ, ప్రజాప్రగతి ట్రస్ట్ కన్వీనర్ చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో రెండు నామినేషన్లు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లె, బొక్కిసంపాళెంలో ఖాళీ అయిన రెండు వార్డులకు చివరి రోజైన గురువారం ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. జగ్గరాజుపల్లె 5వ వార్డుకు వై.బుజ్జమ్మ, బొక్కిసపాళెం 2వ వార్డుకు డి.నాగూరమ్మ నామినేషన్లు వేశారు. ఈ రెండు చోట్ల పోటీ లేక పోవడంతో ఈ రెండు వార్డులు ఏకగ్రీవం కానున్నాయి.

పంచాయతీ ఉప ఎన్నికకు ముగిసిన నామినేషన్ ప్రక్రియ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం, మేజర్ న్యూస్. పంచాయతీ ఉప ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ గురువారం తో ముగిసింది.రాచర్ల 2 వ వార్డుకు1 ,ఇందిరానగర్ 7 వార్డుకు 1, చెరొక నామినేషన్ దాఖలు ఐనట్లు ఎన్నికల అధికారి వింధ్య కుమారి తెలిపారు.రాచర్ల 2వ వార్డు కు వి. మురళికృష్ణ భార్య వి. అనసూయ(42), ఇందిరానగర్ 7 వ వార్డు కు అవంతి కాలనీ కి చెందిన మింజూరు శంకర్ భార్య మింజూరు శెల్వి(40) నామినేషన్ దాఖలు చేశారు.ఎన్నికల ప్రక్రియలో స్టేజి1ఎన్నికల అధికారి వింధ్యకుమారి,ఇంచార్జి ఈఓపిఆర్డి బసిరెడ్డి,ఏఎస్ఐ షణ్ముగం,సహాయ అధికారులు చిట్టిబాబు,తిరుమల,రాజేశ్వరి పాల్గొన్నారు.

పోలీసింగ్ అర్థం మార్చేసిన జగనన్న

-డా.యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అబద్దపు హామీలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి అధికారాన్ని చేపట్టిన నాటి నుండి అరాచక సిద్ధాంతంతో ముందుకు వెళుతూ, చట్టప్రకారం విధులు నిర్వహించాల్సిన పోలీసులను తన చెప్పు చేతుల్లో పెట్టుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పోలీసింగ్ భావాన్ని మార్చేశాడని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన అంగళ్లు మీదుగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారు చిత్తూరు వెళ్తుండగా, అంగళ్లు ప్రాంతంలో చంద్రబాబుపై వైకాపా అల్లరి మూకలు దాడులకు దిగుతుంటే చోద్యం చూసిన పోలీసులపై ఎవరు కేసులు పెట్టాలని ఉమేష్ ప్రశ్నించారు.దొంగే దొంగా దొంగా అని అరచినట్లు చంద్రబాబు నాయుడు గారి పైన మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్త లపై దాడులకు ప్రణాళికలు రచించుకొని, దౌర్జన్యాలకు దిగిన వైసిపి నాయకులను వదిలి పెట్టి, బాధితుల పైనే కేసులు పెట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసుల పనితీరుకు రాజ్యాంగం సిగ్గుతో తలదించు కుంటోందని ఉమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇండియన్ పీనల్ కోడ్ అర్థాన్ని సమూలంగా మార్చివేసే విధంగా ఈరోజు అన్నమయ్య, చిత్తూరు జిల్లా పోలీసు యంత్రాంగం చంద్రబాబు నాయుడు గారు మరియు ఇతరులపై తీవ్రమైన అభియోగాలతో కేసులు నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఉమేష్ ఆరోపించారు.జెడ్ ప్లస్ భద్రత కలిగిన చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి పర్యటనలకు విచ్చేసిన సందర్భాలలో పాటించాల్సిన కనీస భద్రతా ప్రమా ణాలను పాటించకుండా నిర్లక్ష్యం వహించి, చంద్రబాబు కాన్వాయ్ పై దాడులకు పూనుకోబోతున్న విషయాన్ని ముందుగా తెలుసుకోవడంలో విఫలమైన అన్నమయ్య మరియు చిత్తూరు జిల్లాల యస్పీలను రీకాల్ చేసి, వృత్తి నిర్వహణలో మెళకువలు మెరుగుపరచుకున్న తరువాత మాత్రమే వారికి పాలనా బాధ్యతలు అప్పగించాలని యుపియస్సీ ని ఉమేష్ డిమాండ్ చేశారు.జగనన్న మెహర్బానీ కోసం తప్పటడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల కొందరి పోలీసుల కారణంగా మొత్తం పోలీసు వ్యవస్థ తలదించుకుంటోందని, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు అరాచక వ్యక్తులకు మద్దతుగా నిలవడం అత్యంత బాధాకరమైన విషయం అని ఉమేష్ ఆరోపించారు.చంద్రబాబు నాయుడు గారు మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, దాడులకు కారకులైన వైసిపి నాయకులపై కేసులు నమోదు చేయాలని ఉమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, టీయన్ టీయుసి తొట్టంబేడు మండల అధ్యక్షుడు చింతగింజల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు - సబ్ స్టేషన్‌కు తాళం

అనధికార కోతలతో ప్రజలు అవస్థలు

రోజుకు 8 గంటలే కరెంట్ - రాత్రి అయితే భయం

విశాలాంధ్ర - బాలాయపల్లి : ఓక పక్క ఉక్కపోతా... మరో పక్క దోమలు జాగారం చేస్తూ నిద్ర లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి బాలాయపల్లి మండలంలోని నిడిగల్లు గ్రామ సబ్ స్టేషన్ పరిదిలో ఉన్న ఊట్లపల్లి , పాపిరెడ్డి పల్లి, వ,మా వురమ్మ సెంటర్, గాజులపల్లి, కాలగంద ,కాట్రగుంట, నిడిగిల్లు రైల్వే స్టేషన్, సిద్దాగుంట, తాళ్లపల్లి ,పత్రపల్లి కొత్తూరు ,తిక్కవరం అరిగేపల్లి ,అరిగేవల్లి సెంటర్, వేణుగోపాలపురం, వెంకటగిరి రూరల్ మండలం పెట్లూరు 18 గ్రామలకు విద్యుత్తు సక్రమంగా లేకపోవడంతో ఉక్కపోత తట్టుకోలేక మరోపక్క దోమలకు నిద్ర రాక అవస్థలు పడుతున్న ప్రజలు సమీప ప్రాంతంలో ఉన్న సబ్ స్టేషన్ వద్దకు వెళ్లి చూడగా సబ్ స్టేషన్ లో కరెంటు ఉంది అయితే 18 గ్రామాలకి విద్యుత్తు ఇవ్వకుండా నిలిపేసి ఉండడంతో ఎందుకు నిలిపారు అని గ్రామస్తులు ప్రశ్నించగా షిఫ్ట్ ఆపరేటర్ దురుసుగా సమాధానం చెప్పడంతో విద్యుత్ సబ్ స్టేషన్ కు గురువారం తాళం వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బుదవారం సాయంత్రం 6 గంటలకు నిలిపి,8 గంటలకు 9 గంటలకు విద్యుత్తు తీసి 12గంటల 30 నిమషాలకు ఇవ్వడం జరిగింది .బుధవారం రాత్రి 1 గంటకు నిలిపేశారు. దీంతో నిడిగల్లు గ్రామస్తులు వెళ్లి చూడడంతో సబ్ స్టేషన్ లో కరెంటు ఉంది మిగతా 18 గ్రామాలకు కరెంటు లేదు ఎందుకు నిలిపారని ప్రశ్నించుతో షిఫ్ట్ ఆపరేటర్ నక్క నోరు వేశాడు దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు సబ్ స్టేషన్ కు తాళం వేశారు అయితే మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు ఒక పోవడం దారుణమని వృద్ధులు చిన్నపిల్లలు అవస్థలు వర్ణనాతహితంగా తయారయ్యాయి. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో ప్రజలు తాగే నీళ్ల లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి ఈ 18 గ్రామాల్లో నెలకొంది. విద్యుత్ శాఖ అధికారులు తీరు గ్రామస్తులు వచ్చి సబ్ స్టేషన్ కి తాళం వేసిన పట్టించుకోకపోవడం దారుణమని గ్రామస్తులు చెప్తున్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటి, దక్కిలి, ఏర్పేడు, తడ, డి.వి.సత్రం, నారాయణవనం,
వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి,
యాదమరి, చిత్తూరు రూరల్, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని చాటిచెప్పాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం: స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాన్ని ప్రతి ఒక్కరూ చాటి చెప్పాలని సర్పంచ్ ఆకుల మంగమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని సీడీ కండ్రిగ గ్రామంలో నాదేశం-నాభూమి నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీరులను ఎప్పటికీ గుర్తుండేలా వారి సాహసాలను నవ సమాజానికి గుర్తు చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి పంచ ప్రాణ ప్రతిజ్ఞన చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జాహ్నవి, టీఏ ఈశ్వర్, గోపి. అలాగే పలువురు ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం

విశాలాంధ్ర -సదుం : నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు డాక్టర్ గిరీశ అధ్వర్యంలో చేరుకువారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని 50 స్కూల్స్,మరియు 53 అంగన్వాడీ కేంద్రం పరిధిలో అల్బెందాజాల్ మాత్రలు మింగించడం జరిగినది.ఈ సం దర్భంగా స్థానిక గురుకుల కళాశాల యందు డాక్టర్ చరణ్ గారి అధ్వర్యంలో మాత్రలు మింగిం చడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డిగారు మరియు పర్యవేక్షక సిబ్బంది నీలకంఠ,ఉదయ్ భాస్కర్,జానకి, భాగ్యలక్ష్మి,ఆరోగ్య సిబ్బంది రషీద్,సర్తాజ్ పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా ఆజాదిక అమృత్ మహోత్సవం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం జరుగుతున్న నామట్టి నాదేశం కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ఇరికిపెంట, కందూరు నెల్లిమంద, కామి రెడ్డి వారి పల్లి, గ్రామపంచాయతీ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి నా మట్టి నాదేశం (ఆజాదిక అమృత్ మహోత్సవ) కార్యక్రమము నకు మండల స్థాయి మరియు పంచాయితీ స్థాయి నాయకులు, అధి కారులు హాజరు అయ్యారు.ఈకార్యక్రమంలోఎం.పి.పి ఈశ్వరయ్య వైస్ ఎం.పి.పి లు ప్రభాకర్, సయద్ భాషా, స్థానిక సర్పంచు.మసూద్ నభాషా వైకాపా సీనియర్ నాయకులు అమాస మోహన్ నాగేశ్వరరావు మహబూబ్ భాష, నాగేంద్ర మండల ఎం.డి ఓ నాగరాజు కార్యదర్శి జయశంకర్ సచివాలయం కన్వీనర్లు సచివాలయంసిబ్బంది,ఉపాధిహామీ,వెలుగుసిబ్బంది,పాల్గొనడం జరిగింది.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో 50వ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్ నాయుడు, జిల్లా కార్యదర్శి డి. ఏకాంబరం , సీనియర్ కామ్రేడ్స్ కృష్ణారెడ్డి, జగన్నాథ్ నాయుడు పాల్గొని యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం యుటిఎఫ్ గేయాన్ని ఆల పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతూనే, పిల్లల విద్యాభివృద్ధికి, విద్య ప్రమాణాలను పెంచడానికి, యుటిఎఫ్ ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె .అరుణ్ కుమార్, అధ్యక్షులు ఎం. మోహన్, కోశాధికారి జి .దేవరాజులు, అసోసియేట్ అధ్యక్షులు ఎం .సురేష్ బాబు, కార్యదర్శులు ఎల్ .సుబ్రహ్మణ్యం, జనార్ధన్, అమ్ములు, గుణసుందరి, షబానా, ప్రతాపరెడ్డి, కుసుమ కుమారి, వెంకట ముని, నాగరాజు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శంకరం బాడీకి ఘన నివాళి

విశాలాంధ్ర - పలమనేరు : మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీత రచయిత శంకరంబాడి సుంద రాచార్య జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామం దిరంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి తులసి నాధం నాయు డు మాట్లాడుతూ.... అనేక రచనల ద్వారా తెలుగు భాషను సు సంపన్నం చేసిన వారిలో శంక రంబాడి ఒకరన్నారు. ఈ సందర్భంగా శతావధాని ఆముదాల మురళి రచించిన ప్రసన్న కవిశంకరంబాడిసుందరాచారి పుస్తకాలను విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పుష్ప, శివ శంకర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేంద్ర, సుదర్శనచారి, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ డి వార్మింగ్ డే

విశాలాంధ్ర - పలమనేరు : మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీ బాలికల హైస్కూల్ నందు మరియు కోలమాసనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నందు గురువారం హోల్ బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగినది జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంలో 01 నుండి 19 సంవత్సరాల లోపు అందరికీ ఈ మాత్రలను ఇవ్వడము జరిగినది. నేషనల్ డి వామింగ్ డే సందర్భంగా హోల్ బెండజోల్ మాత్రలను తీసుకోవాలని పలమనేరు మునిసిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఈఓ లీలారాణి మండల వైద్యాధికారి డాక్టర్ అనౌకి నిరంజన్ బాబు, మండల ఆరోగ్య విస్తరణాధికారి జయశంకర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొని పిల్లలకు నులిపురుగులు లేని సమాజాన్ని నిర్మించుటలో తన వంతుగా మాత్రలను తీసుకొని వారు 17వ తేదీ వారి వారి స్కూళ్లలో తీసుకోవాలని తెలిపారు.

కత్తెరపల్లి ఉప ఎన్నికకు నామినేషన్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం :మండలంలో ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదతమే,మండల పరిధిలో అనారోగ్యం కారణంతో కత్తెరపల్లి సర్పంచ్ చిరం జీవి రెడ్డి మృతి చెందారు.అదే విధంగా 4వ వార్డు ఖాళీగా ఉండడంతో సర్పంచ్ పదవికి ఐదు ,వార్డు సభ్యులకు రెండు నామినేషన్లు వచ్చి ందని ఎన్నికల అధికారి గిరీష్ కుమార్ తెలిపారు.నామినేషన్ అభ్యర్థులతో పాటు ఎంపీపీ లతబా లాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, జెసిఎస్ మండల కన్వీనర్ పురంధర్, మండల కో ఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి,ధనగిరి, జనార్ధన్ రాజు పాల్గొన్నారు.ఎలాంటిఅవాంఛనీయసంఘటనలుజరగకుండాపోలీస్‌లుబందోబస్తు ఏర్పాటు చేశారు.

బాలిక ఆచూకీ లభ్యం..



విశాలాంధ్ర - సోమల : సోమల (మం) ఇరికిపెంట (పం) ఎర్రనాగులవారిపల్లి గ్రామానికి చెందిన మోహన్ కుమార్తె తీర్థప్రియ వయసు: 17 (సం) తప్పిపోయినదని అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తరుణంలో తండ్రికి తెలియకుండా ఆమె బంధువుల వద్ద ఉన్న విషయం పోలీసులు గుర్తించి సోమలకు తీసుకొని వచ్చి 09.08.2023వ తేది సోమల మండల తహశీల్దార్ వారి ముందు హాజరు పరిచి అనంతరం వారి తండ్రికి అప్పగించారు.ఈ దర్యాప్తు లో సోమల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట నరసింహులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : మేయర్ అముద

విశాలాంధ్ర -చిత్తూరు: ఆరోగ్యమే మహాభాగ్యమని నగర మేయర్ అముద తెలిపారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా చిత్తూరు గిరింపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు మాత్రలు వేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి ఆరోగ్య సూత్రాలు పాటించాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రస్తుతం వివిధ రకాల ఆహార అలవాట్ల వల్ల చిన్నతనంలోనే అనారోగ్యానికి గురవుతు న్నారని, కావున ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఆహార అలవాట్లను మార్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ అరుణ, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతిదేవి జిల్లా ఆర్.బి.ఎస్కే కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్ ,డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ లోకేష్, చంద్రశేఖర్, డెమో జయారాముడు, స్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెనుమూరు జిజిఎంపిలో నిరసనలు

- డిప్యూటీ సీఎంకు అడుగడుగునా అడ్డంకులే
- వ్యక్తి గత కార్యదర్శిని అడ్డుకున్న గ్రామస్తులు
- వాలంటీర్‌ను తొలగించాలంటూ ఆదేశం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జీడి నెల్లూరు నియోజ కవర్గం పెనుమూరు మండలంలో నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణ స్వామికి అడుగడుగునా అడ్డంకులు ఎదురయ్యాయి.గురువారం పెనుమూరు మండలంలో రామకృష్ణాపురం గ్రామ సచివాలయం పరిధిలో గ్రామాల్లో పర్య టించి గడప గడపకు వెళ్లి సమస్యలు, ప్రభుత్వం అందించే సం క్షేమ పథకాలు గురించి ఆరా తీశారు.ఈ క్రమంలో రాస రంగయ్య గారిపల్లిలో డిప్యూటీ సిఎం అడుగుపెట్టిన కొద్దిసేప టికే కొన్ని ఇళ్లకు తాళాలు వేసి ఉండడంతో ఆపరిధి వాలంటీర్ కూడా లేకపోవడం తో ఆగ్రహంవ్యక్తంచేశారు. కాగా వాలంటీర్‌ను తొలగించాలని ఎంపీడీఓకు ఆదేశాలు ఇచ్చారు.అదే గ్రామంలో సర్పంచ్ ఉన్నప్ప టికీ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు.దీంతో ఆ గ్రామంలో పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లకుండా తిరుగుప్రయానం అయ్యారు.ఈ నేపథ్యంలో అదే పంచాయితీలో అగ్రహారం గ్రామంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి వ్యక్తిగత కార్యదర్శి ఆనంద రెడ్డి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగే ప్రయత్నం చేశారు. అది తెలుసుకున్న గ్రామ స్తులు అడ్డుకున్నారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి తాము ఓట్లు వేసి గెలిపించామన్నారు. ఆయన వద్దే సమస్యలు చెప్పుకుం టామని ఆయన పిఏగా మీరు అవసరం లేదని తెగేసిచెప్పారు. దీంతో కొద్దిసేపటికి డిప్యూటీ సీఎం నారాయణస్వామి వచ్చి ఆ గ్రామంలో గడప గడప కు వెళ్లారు.అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి తాను వైకాపా గెలుపుకు అహర్నిశలు కష్టపడ్డానని తనకు ప్రాధా న్యత ఇవ్వక పోగా తాను మాజీ ఎంపీ,ప్రభుత్వ సలహాదారు జ్ఞానేం ద్రరెడ్డి వర్గం అని ముద్రవేసి ఇబ్బందులు పెడుతున్నారని డిప్యూటీ సీఎంతో వాగ్వాదానికి దిగారు.ఈ క్రమంలో చలంపాలెం, చిప్పార పల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. విద్యుత్, డ్రైనేజీ,తాగునీరు, రోడ్లు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ సీఎం వెంట ఆయన కుమార్తె కృపాలక్ష్మి, ఎంపీడీఓ నీలకంటేశ్వర రెడ్డి, తహసి ల్దార్ కళావతి,వైస్ ఎంపిపి యశోదా రెడ్డి,మార్కెటింగ్ చైర్మన్ కమ లాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్లలో నాభూమి నాదేశం

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పులిచెర్లలో గురువారం నామట్టి నాదేశం కార్యక్రమం నిర్వహిం చారు. ఈసంద ర్భంగా ఎంపీపీ సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రకృతిని కాపాడుకో వాలని ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిం చాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో కల్లూరు సీఐ శ్రీనివాసులు, సర్పంచ్ రాణి, వైస్ ఎంపీపీ ఈశ్వరి గోవర్ధన్, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఏపీవోషౌకత్ ఆలీ, జెఇకృష్ణ,కార్యదర్శిరమేష్‌బాబు,ఉపాధిసిబ్బందితదితరులుపాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ ఎస్. విజ యులు రెడ్డి తెలిపారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధనంజయ రెడ్డి, ప్రాథమిక ఆరో గ్యం కేంద్రం వారి సహకారంతో సుమారు 250 విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు ఆల్బెండ్జోల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం అచారి, డాక్టర్ లత, ఆరోగ్య సిబ్బంది మంజుల తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వర ధ్యానయోగ

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోని పాత పేటలో ఉన్న సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నందు పరమేశ్వర ధ్యాన యోగ సైన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో 18 రోజుల సంపూర్ణ భగ వద్గీత యజ్ఞం జరుగుతున్నది. కార్యక్రమంలో శ్రీ సంతాన వేణుగో పాలస్వామి ఆలయ ధర్మకర్తలు పరశురాం, సుబ్రహ్మణ్యం పిల్లే, కమిటీ సభ్యులు చెంచురెడ్డి,డాక్టర్ బలరాం, జై సుబ్రహ్మణ్యం, పురుషోత్తమ నాయుడు, హరినాథ్,శివ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి సమన్వయకర్తగా జయ కిషోర్ వ్యవహరించారు.

ఏంటియస్ టీచర్‌ల జీతాల చెల్లింపుకు ఉత్తర్వులు జారీ

విశాలాంధ్ర - పలమనేరు : రాష్ట్ర విద్యాశాఖలో మినిమం టైమ్ స్కేల్ విధానంలో నియమితులైన 1998 డిఎస్సీ ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపులకు సంభందించిన జి. ఓ.71 తేది 10.8.2023 ప్రకారం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి,ఉపాధ్యాయ సంఘం ఉద్యమనేత ఎన్. సోమ చంద్రా ఒడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.కనుక సంబంది ంచిన మండల విద్యా శాఖాధి కారులు ఇప్పటికైనా ట్రెజరీలలో వీరి జీతాలు బిల్లులు సమర్పించాలని కోరారు.ఖజానా శాఖాధికారులు కూడా వీరి జీతాలు చెల్లింపులకు సత్వరం చర్యలు గైకొనాలన్నారు.

ఉప ఎన్నికలకు మండలంలో 6 నామినేషన్లు

విశాలాంధ్ర - వి.కోట : వివిధ కారణాల వల్ల ఖాళీ అయిన స్థానాల్లో పంచాయతీ వార్డు సభ్యులు గా ఉప ఎన్నికల్లో పోటీచేయ డానికి 6 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల చివరి రోజైన గురువారం మండలంలో ని మూడు పంచాయతీ ల్లో ఖాళీ అయిన ఒక్కో స్థానానికి జరిగే ఉప ఎన్నికలలో పోటీకి గాను నెర్నిపల్లి పంచా యతీ 2వ వార్డుకు ఎ.ముబారక్, చింతమాకులపల్లి పంచాయతీ లోని 5వ వార్డు కు సుందరం, అలాగే కొంగాటం పంచాయతీ లోని ఒకటవ వార్డుకుగాను నలుగురు మహిళా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వారిలో ఎన్. రుక్మిణి, ఎన్. వరలక్ష్మి, ఎన్. మోహన్ కుమారి, ఎన్. సుజాతమ్మలుఉన్నారనిఎన్నికలస్టేజ్1అధికారిచంద్రశేఖర్‌తెలిపారు.

పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు, పులిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ నూలి పురుగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధి కారులు జానకిరావు, నాయక్ నులిపురుగుల నివారణకు తీసుకోవ లసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పులిచెర్లలో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి కల్లూరులో సర్పంచ్ ఎస్ ఏ షూకూర్ ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, హెచ్ఎంలు శ్రీవాణి ,సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో కడప ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శ నార్థం కడప ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కుటుంబ సభ్యులతో కాణిపా కం విచ్చేశారు. వీరిని టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

నామినేషన్ల చివరి రోజు సర్పంచ్‌కి రెండు, వార్డులకు ఏడు నామినేషన్లు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండల పరిధిలోని నెల్లేపల్లి పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియల భాగంగా మాజీ సర్పంచ్ మన్నారయ్య యాదవ్ రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఎన్నికలు అనివార్యమయింది. గురువారం జరిగిన నామినేషన్ల ప్రక్రి య చివరి రోజు కావడంతో మాజీ సర్పంచ్ మన్నారయ్య యాద వ్‌కు సోదరుడు గంగయ్య యాదవ్ , ఆయన భార్య ముని మ్మలు నామినేషన్లుదాఖలు చేశారు. వరతూరు పంచాయతీ 2 వార్డు కోసం నలుగురు అభ్యర్థులు నామినేషన్లు , కొండేపల్లి పంచాయతీ 2వవార్డు పదవికి ఒకరే నామినేషన్ దాఖలు చేశారు. గంగాధరం నెల్లూరు పంచాయతీ9వార్డుమెంబర్‌పదవికి రెండు నామినేషన్లు దాఖలుచేశారు.ఈసందర్భంగా అభ్యర్థులు నామినేషన్లను రిటర్నింగ్ స్టేజ్‌వన్ అధికారిశరవణరెడ్డికిఅందజేశారనిఎంపీడీవోశ్రీదేవిపేర్కొన్నారు.

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - వి. కోట : నులి పురుగులు నివార ణలో భాగంగా మండ లంలోని ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు ఎంపీపీ యువరాజ్ చేతులు మీదుగా అల్బెండజోల్ మాత్రలు అంద జేశారు. గురువారం ఓగు గ్రామ పంచాయతీ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కార్యక్ర మాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఆల్బంజోల్ మాత్రలను మండలంలోని అన్ని పాఠశా లల్లో ప్రతి విద్యార్థి మిం గాలని దీనివల్ల విద్యార్థులు తీసుకునే ఆహారం బాగా జీర్ణమై ఆకలి పెరుగుతుందన్నారు. తద్వారా విద్యా ర్థుల్లో రక్త హీనత వ్యాధి తగ్గి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని విద్యార్థులకు తెలియ జేశారు. మండలంలోని 155 పాఠశాలల్లో ఉన్న 19,000 వేల మంది విద్యార్థిని విద్యార్థులతో ఈ ఆల్బంజోల్ మాత్రలను మింగిం చాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఓగుపి. హెచ్.సిడా, మాధవి, రాజేష్ నాయక్,వైద్యసిబ్బంది, పాఠశాలప్రధా నోపాధ్యా యులు ఉపాధ్యా యులు,పంచాయతీపరిధిలోని ముఖ్యనా యకులుపాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ కృషి

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నదని సీనియర్ కామ్రేడ్ రాధాకృష్ణ అన్నారు. పులిచెర్లలోఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యా య ఫెడరేషన్ యుటిఎఫ్ స్వర్ణోత్సవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని యూటీఎఫ్ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈశ్వరమహేంద్ర, పులిచెర్ల మండల యూటీఎఫ్ అధ్యక్షుడు నానికా నాయక్, దేవేం దర్ రెడ్డి, విజయ్ కుమార్, సి.వి రమణ, కళావతి, వెంకట శివ, కామే శ్వర,ఏడుకొండలు ,యుటిఎఫ్ కార్యకర్తలుపెద్ద ఎత్తునపాల్గొన్నారు.

రైతులకు రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాలు



విశాలాంధ్ర - వి. కోట : పశు సంవర్ధకశాఖ ద్వారా రైతులకు రాయితీ పై గడ్డి కత్తిరించే యంత్రాలను అందుబాటులో కి తెచ్చారు. గురువారం కృష్ణాపురం పంచాయతీలో కార్యక్రమాన్ని ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ డా, తమీమ్ ఖాన్‌లు ప్రారంభించారు. గడ్డి కత్తిరించే ఒక్కో యంత్రం ధర కాగా 33,882/- రూ 13, 500/- రూ. ప్రభుత్వం రాయితీ ఇస్తోందని ఈ గడ్డి కోత యంత్రా లు కావాల్సిన రైతులు రైతువాటా గా రూ, 20,382/- పొందవ చ్చున్నారు . కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమేష్ , ఎంపీటీసీ నాగ రాజు, సచివాలయాల కన్వీనర్ కిషోర్ గౌడ, పంచాయతీ పరిధిలోని రైతులు, ముఖ్య నాయకులు, పశువైద్యులు జైయశ్రీ, పావని, సచివా లయ పశువైద్య సిబ్బంది, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

పిల్లల్లో రక్త హీనత అరికట్టేందుకు మందులు పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గురువారం పాఠశాలలో విద్యార్థులలో రక్తహీనత అరికట్టేందుకు విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారి అల్తాఫ్ హుస్సేన్ మరియు జిల్లా నోడల్ అధికారి సందీప్ ల ఆధ్వర్యంలో పిల్లల్లో రక్త హీనత అరికట్టేందుకు నులిపురుగుల నిర్మూలనపై విద్యార్థుల కు అవ గాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యాధి. కారిణి సాదియా, ఎఎన్ఎంలు ఆశాకార్యకర్తలు వైద్యసిబ్బంది ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : సూపర్ స్టార్ మహేష్ బాబు 48వ పుట్టినరోజు వేడుకలను కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లోకనాథం ఆధ్వర్యంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా కట్టకిందపల్లి దళితవాడలో ని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకుఉచితంగా నోట్బుక్స్, పెన్,పెన్సిల్ పంపిణీ చేశా రు, పిల్లల మధ్య కేక్ కట్ చేసి మహేష్ బాబు పుట్టినరోజు వేదు కలు చేసుకున్నారు . ఈకార్యక్రమంలోమహేష్ బాబు ఫ్యాన్స్ అసోసి యేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులుకొంబు రాజేంద్రన్,దీన ,ప్రతాప్, వెంకటేష్, కుమార్‌లతోపాటు స్థానికనాయకులు, మోహన్, ఆనంద్, కెప్టెన్ అనుచంద్,తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామిని దర్శించుకున్న రాజేష్

విశాలాంధ్ర - కార్వేటినగరం : వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారిని గురువారం ఉదయం నూక తోటి రాజేష్ వైసిపి సీని యర్ నాయకులు దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని అనంతరం ఈవో కృష్ణ నాయక్ తీర్థప్రసా దాలు అందించి సాలువ కప్పి సన్మానించారు. అనంతరం కార్వేటి నగరం లోని శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి దేవకి లోకనాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి, వెంకటరమణ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రానికి మళ్లీ సీఎం జగనే ఈ సందర్భంగా రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికలలో మళ్లీ వైయస్ జగన్ మోహ న్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోష్యం చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో సీఎం సక్సెస్ అయ్యార్ అన్నారు. సీఎం చేపట్టిన సంక్షేమ పథకాలే విజయానికి సోపా నమని గుర్తు చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి వైద్య రంగానికి పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. సీఎంజగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : గ్రామాల్లోని పాఠశాలల్లో పిల్ల లు పెద్దలకు నులిపు రుగుల నివారణకు ఆల్బెండోజల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, డాక్టర్ దుర్గాదేవి తెలిపారు. జాతీ య నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గంగాధరనెల్లూరు మండలం ముక్కళత్తూరు ఉన్నత పాఠశాలలో గురు వారం విద్యా ర్థులకు ఆల్బెండోజల్ మాత్రలను నోట్లో వేసి లాంఛనంగా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో శ్రీనివాసులు, ఎంఎల్ హెచ్ పీ శ్రేయ, ఏఎన్ ఎం మోతీశ్వరి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన వారోత్సవాలు

విశాలాంధ్ర - సోమల : నులిపురుగుల నిర్మూలనా వారోత్సవాలు (డీ వార్మింగ్ డే) సందర్భంగా నేడు జి.ప.ఉ.పాఠశాల - కందూరు నందు మండల పరిషత్ అధ్యక్షులు ఈశ్వరయ్య, అమాస మోహన్, సోమల మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ ఖాదర్ బాష, కందూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మసూద్ చేతుల మీదుగా ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అల్బెన్డజోలె మాత్రలు పంపిణీ చేశారు. విద్యార్థులకు నులిపురుగులు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వయించారు.ఉన్నత పాఠశాలలో మధ్యాన్నా భోజనాన్ని పరిశీ లించి నాణ్యతను పెంచుటకై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలోసిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు - నేడు పనులు తనిఖీలు



విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ఎస్.నడింపల్లి పంచా యతీకి చేరిన సూరయ్య గారిపల్లిలో గల ఉన్నత పాఠశాల లో ప్రభుత్వం మం జూరు చేసిన భవన నిర్మాణంలను ఎం.ఈ.ఓ 2 శివర త్నమ్మ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. త్వరితగతిన పూర్తి చేయాలని ప్రదానోపాధ్యాయుని కోరారు

సారా స్వాధీనం - ఒకరు అరెస్ట్



విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: నాటు సారా స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు పులిచెర్ల సేబ్ సీఐ శ్రీనివాస్ మూర్తి తెలి పారు. రొంపిచర్ల మండలం మోటు మల్లెల పంచాయితీ వంకి రెడ్డి పల్లె గ్రామానికి సమీపంలో కోమటికుంట వద్ద 300 లీటర్ల బెల్లం ఊటను ,20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని వంకి రెడ్డిప ల్లికు చెందిన చంగల్రాయలను అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడులలో ఎస్సై కవీశ్వర నాయుడు ,సిబ్బంది సుధాకర్ ,మధు ,సుబ్బయ్య, అమ్మాజీ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలి

చిత్తూరు కలెక్టరేట్ వద్ద బిజెపి , జనసేన నేతలు ధర్నా



విశాలాంధ్ర -చిత్తూరు: కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడాన్ని నిరసిస్తూ గురువారం చిత్తూరు కలెక్టరేట్ ఎదుట బిజెపి , జనసేన నేతల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలకు రూ.6950 కోట్ల రూపాయల నిధులను 14 మరియు 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదల చేసిందని , కానీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సర్పంచ్ల బ్యాంక్ ఖాతాల నుండి నిధులను వెనక్కి తీసేసుకుందన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలను నిర్వీర్యం చేసేసిందని ,సర్పంచులుగా గెలిచినవారు తమ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. కొంతమంది సర్పంచులు అప్పుచేసి నిధులు ఖర్చు చేసి పనులు చేపట్టారని , కానీ ఈ వైకాపా ప్రభుత్వం హయాంలో బిల్లులు కూడా మంజూరు కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రుడు మాట్లాడుతూ ఆర్థిక సంఘం సిఫార్సేసిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా పంచాయతీల ఖాతాలకు జమ కావాలని , మధ్యలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు బదిలీ చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న కేంద్ర ప్రభుత్వం నిధులను బకాయిలుగా భావించి పంచాయతీలకు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు, పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు ధనంజయ యాదవ్, జనసేన నాయకులు దయారాం, ప్రసాద్, యశ్వంత్, యుగంధర్, బిజెపి సీనియర్ నాయకులు నారాయణస్వామి నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్ , ఈశ్వర ప్రసాద్ నిషిధారాజు, జగదీశ్వర్ నాయుడు, శ్రీనివాస్, కడియాల సురేష్, రాజేంద్రన్, మణి వర్మ, పలువురు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక స్వామికి వెండి కిరీటం బహూకరణ

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి కి శ్యామ్ సుందర్ రావు ఎన్ఆర్ఐ లండన్ కుటుంబ సభ్యులు మూల మూర్తికి వెండి కిరీటం సుమారు బరువు రెండు కిలోల 500 గ్రాములు, మారు విలువ 2,50,000 రూపాయలు ఆలయ ఏఈవో ఎస్వి కృష్ణారెడ్డి దగ్గర అందజేశారు. అతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ బాబు, మాజీ చైర్మన్ మణి నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కుల ధృవీకరణ పత్రాలపై విచారణ జరపండి

ఎస్సీ కమిషను ఛైర్మన్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తప్పుడు కుల ధృవీకరణ పత్రాలపై విచారణ జరపాలని జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం విజయవాడలో రాష్ట్ర ఎస్సీ కమిషను ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లిలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల ద్వారా టీఎంవీకండ్రిగకు చెందిన వెంకటేష్ ఆచారి కుటుంబం ఎస్సీ భూములు ఆక్రమించారన్నారు. ఈ ధృవీకరణ పత్రాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. అసైన్ మెంటు భూమి అమ్మకూ దదు కొనకూడదని నిషేధం ఉన్నప్పటికీ... శ్రీకాళహస్తి మండలం టీఎ ంవీ కండ్రిగ సంబంధించిన మదన్ మోహన్ రెడ్డి అధికార, ధనబలంతో దళితుల మీద దౌర్జన్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై విచారణ జరపాలన్నారు. ఇందుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. తిరుపతి కలెక్టర్, ఆర్డీవోకు భూ సమస్య, తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలపై సమగ్రమైన విచారణ జరిపి వెంటనే నివేదికను సమర్పించాలని ఆదేశించారు. బాధితులైన మెరుం పరంధామయ్య, మల్లం సునందకు న్యాయం జరగకపోతే తానే స్వయంగా శ్రీకాళహస్తికి విచ్చేసి రిజర్వేషన్లను దోచుకున్నా వారిపై చర్యలు తీసుకుంటానన్నారు.

స్మశానానికి దారి కల్పించండి

మన్నారుపోలూరు పెద్ద గిరిజన కాలనీవాసులు ఆందోళన



విశాలాంధ్రు - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక పరిధిలోని మన్నారు పోలూరు పెద్ద గిరిజన కాలనీవాసులు స్మశానానికి దారి కావాలంటూ గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఎప్పటినుండో తమ ప్రాంతం వారు స్మశానానికి వాడుకుంటున్న స్థలాన్ని కొంతమంది అడ్డుకోవడం కాకుండా ఆ ప్రాం తంలో మృతదేహాలను పూడ్చకూడదు అంటూ వివాదాలు చేస్తున్నా రని దీనిపై తమకు తగిన న్యాయం చేయాలని స్థానిక తాసిల్దార్ కార్యాల యం లో తాసిల్దార్ రవికుమార్‌కు గిరిజన కాలనీ వాసులు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ కన్నంభాకం రవికు మార్ ఆ ప్రాంతం గిరిజన కాలనీ వాసులకు ఎప్పట నుండో ఆ ప్రాంతం స్మశాన వాడుకలో ఉందని దీనిపై విచారణ చేపట్టి గిరిజన కాలనీ వాసులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

14 నుంచి జీ తెలుగులో నిండు నూరేళ్ల సావాసం నూతన ధారావాహిక

విశాలాంధ్రు - తిరుపతి: ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో నిండు నూరేళ్ల సావాసం పేరుతో ఆగస్ట్ 14న నూతన ధారావాహిక ప్రసారం చేయనున్నట్టు ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7 గంటలకు జీ తెలుగులో సీరియల్ వస్తుందన్నారు. ఇండియన్ ఆర్మీ మేజర్ అమరేంద్ర వర్మ (రిచర్డ్ జోస్), అతని నలుగురు పిల్లల చుట్టూ 'నిండు నూరెళ్ల సావాసం'. కథ ఉం టుందన్నారు. అతని భార్య అరుంధతి (పల్లవి గౌడ) మరణం తరువాత మేజర్ అమర్ పిల్లలతో సహా కొడైకెనాల్ నుండి సికింద్రాబాదుకు చేరిన అమర్, స్నేహితురాలు మనోహరి (మహేశ్వరి) సాయంతో పిల్లల్ని చూసుకుంటాడని, కానీ అరుంధతి మాత్రం తన పిల్లల్ని చూసుకోవడానికి సరైన వ్యక్తి మనోహరి కాదని నమ్మి ఆత్మగా ఆ ఇంట్లోనే ఉంటూ పిల్లల్ని కనిపెట్టుకుంటుందన్నారు.అమర్ జీవితంలోకి ఊహించని విధంగా ఆర్ జే భాగమతి (నిసర్గ గౌడ) వస్తుందని, తన పిల్లలను చూసుకోవడానికి భాగమతే సరైన వ్యక్తి అని అరుధంతి ఎందుకు నమ్ముతుంది? భాగమతి పిల్లలకి ఎలా దగ్గరవుతుంది? భర్త పిల్లలకు కనిపించని అరుంధతి ఆత్మ భాగమతికి మాత్రమే ఎందుకు కనిపిస్తుందో అనేది కథలో తెలుస్తుందన్నారు. ఈ కథ తప్పకుండా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని నటి పల్లవి గౌడ చెప్పారు.

ఆక్రమణలు తొలగించిన షార్ అధికారులు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణం లోని షార్ పరిధి లో ఉన్న రోడ్లలో ఆక్రమిత ప్రాంతాలలోని ఆక్రమణలను తొలగించే పనిని గురువారం నుండి మొదలు పెట్టారు, కసారెడ్డిపాలెం నుండి వై జంక్షన్ వరకు,అక్కడి నుండి షార్ బస్టాండ్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు రోడ్‌కు ఇరువైపులా ఆక్రమించి ఉన్న కట్టడాలను,ప్లాటుఫారంలను , టాపులను , అధికారులు జెసిబిల సహాయం తో పగలకొట్టి తొలగిస్తు న్నా రు, అలాగే ఆక్రమిత స్థలాలలో తోపుడు బండ్ల పై వ్యాపారాలు చేసుకు ంటున్న చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా వారి బండ్లను తొలగిం చారు ,షార్ పరిధి లోని స్థలాలలో ఎలాంటి సిమెంట్ కట్టడాలు, హెూర్డింగ్లు ,రేకుల షెడ్లు ఉండకుండా క్లియర్ చేస్తున్నారు, ఇలాగే వై జంక్షన్ నుండి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వరకు కూడా ఆక్రమణలను తొలగించడం జరుగుతుంది, ఫ్లైఓవర్ బ్రిడ్జ్ దాటిన తరువాత హెూలీ క్రాస్ సర్కిల్ వరకు ఉన్న ఆక్రమి తదారులకు ముందుగా నోటీసులు జారీ చేసి అక్కడ కూడా నోటీసు సమ యం పూర్తికాగానే ఆక్రమణలు తొలగించడం జరుగుతుందని తెలిసింది ,ఆక్రమణల తొలగింపు పనులను షార్ కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి పరి శీలించారు, షార్ అధికారులతో పాటు మునిసిపల్ అధికారులు ,పోలీస్ మరియు పోలీసులుపర్యవేక్షణలోఈ ఆక్రమణల తొలగింపు జరుగుతుంది.

సామాన్య భక్తుల సేవకుడిని

- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం చేయించడానికే ప్రాధాన్యత ఇస్తానని, ధనవంతుల సేవలో తరించే వాడిని కాదని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరు ణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ధనవంతులు, విఐపిలు దర్శనాల గురించి తాపత్రయపడితే స్వామివారి ఆశీస్సులు లభించవనే వాస్తవం గుర్తిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షు డిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం గురువారం ఆయన అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయ, ఆశీస్సులతో ఊహించని విధంగా తనకు రెండవ సారి టీటీడీ చైర్మన్ గా పనిచేసే మహద్భాగ్యం దక్కిందన్నారు. ఇంతటి అదృష్టం ఇచ్చిన స్వామివారికి, మరోసారి పనిచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 2006 నుండి 2008 వరకు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా పని చేసిన సమయంలో ఒక వైపు సనాతన హిందూ ధర్మాన్ని దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తూనే, సామాన్య భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు అనేక నిర్ణయాలు తీసుకుని అమలు చేశామన్నారు. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున నిర్వహించినట్టు చెప్పారు. ఎందరో ధర్మ కర్తల మండలి అధ్యక్ష్యులు, కార్యనిర్వ హణాధికారులు, కార్యనిర్వాహక అధికారులు, ఉద్యోగుల కృషి, స్వామి వారి పట్ల అచంచల భక్తి, విశ్వాసంతో పని చేసినందువల్ల టీటీడీలో మంచి వ్యవస్థ ఏర్పడింద న్నారు. వేద పరిరక్షణకు టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించానని, అప్పటి గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్‌తో అనేక సార్లు చర్చించి అనుమతులు మంజూరు చేయించామని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సంపూర్ణ సహ కారంతో విశ్వ విద్యాలయం ప్రారం భించామన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారిపై 32 వేల సంకీర్త నలు రచించిన శ్రీ తాళ్ళపాక అన్నమా చార్యుల 600 జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన జన్మస లానికి సమీపంలో ఉన్న రాజంపేటలో 108 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయించామన్నారు. మీడియా సమావేశంలోశాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఈవో ఎవి. ధర్మారెడ్డి, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

నులిపురుగులను నులిమేద్దాం



విశాలాంధ్ర - తిరుపతి : గురువారం రోజున స్థానిక నగరపాలక ప్రాథమిక పాఠశాల, పట్నూలు వీధి నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.మునికృష్ణ నాయుడు, జిల్లా ఇమునైజేషన్ అధికారిణి డాక్టర్ శాంతకుమారి. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునికృష్ణనాయుడు మాట్లాడుతూ పిల్లల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటా రన్నారు.అదేవిధంగా శారీరక, మానసిక ఎదుగుదలలో కూడా లోపాలు కలిగి ఉంటార న్నారు . అందుకనే 2 నుండి 19 సంవత్సరాల లోపల ఉన్న పిల్లలు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాల న్నారు తద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు.ఈ కార్య క్రమంలో మెడకల్ ఆఫీసర్లు శ్వేత ,వినోద్ కుమార్, వైద్య సిబ్బంది మహాలక్ష్మి ,సంపూర్ణ, ముని లక్ష్మి ,సుజాత. ఉపాధ్యాయులు జయంతి, హేమమాధురి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పాకాల : పాకాల. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మాజీ సైనికులను ఘన ంగా సన్మానిం చారు. మేరీ మిట్టీ - మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా ఎన్. ఎస్ .ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మొహిద్దిన్ భాష అధ్యక్షతన కార్గిల్ యుద్ధంలో పాల్గొని అమరుడైన శంకర్‌రెడ్డి సతీమణి రాణమ్మ ,మాజీ సైనికులు మోహన్ నాయుడు, కమల నాథరెడ్డిలను శాలు వాలు కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా దేశ రక్షణ కు పాటుపడుతున్న సైనికుల త్యాగాలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేంద్ర , ఎన్ఎస్ఎస్ అధికారి ఈశ్వరబాబు ,అధ్యాపకులురమేష్ కుమార్, ఆదిశేకర్ రెడ్డి, రాజేష్ ,వినోద్ , చిట్టి కళావతి తదితరులు పాల్గొన్నారు.

మెన్ ఆఫ్ ప్లాటినం ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ మెన్ ఆఫ్ ప్లాటినం ను ఆవిష్కరించినట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పురుషులు ఆత్మవిశ్వాసం, స్థిరత్వం, కరుణ, ధైర్యాన్ని కలిగి ఉండటమే కాదు తమ హృదయాలకు దగ్గరగా నిలిచిన విలువలతో ముందుకు సాగుతుంటారు. ఈ లక్షణాలే తమ మార్గదర్శక శక్తిగా, వారు విజయానికి సంబంధించిన కొత్త కథనాన్ని రూపొందించారు. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుండి తయారు చేయబడింది. మెన్ ఆఫ్ ప్లాటినం ప్రపంచంలోకి అడుగు పెట్టండి, ఇక్కడ ప్రతి స్టేట్ మెంట్ పీస్ అద్భుతమైన క్యారెక్టర్ అన్నారు. పురుషుల ప్లాటినం సరికొత్త అంగులతో, అందరికి ఆకర్షనీయమైన పద్ధతిలో రూపొందించారని,దీన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీ శంకరంబాడి సుందరాచారికి టీటీడీ చైర్మన్ నివాళి

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ శంకరంబాడి సుందరాచారి జయంతి సందర్భంగా గురువారం సాయంత్రం లక్ష్మీపురంసర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. శ్రీ శంకరంబాడితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.మేయర్ డాక్టర్ శిరీష, మున్సిపల్ కమిషనర్ హరిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఘనంగా శిక్షణా తరగతులు

విశాలాంధ్ర తిరుపతి : తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో గురువారం ఇంపాక్ట్ ఫౌండేషన్ మనోవికాస మరియు వ్యక్తిగత అభివృద్ధి శిక్షణా తరగతులలో ప్రసంగించడానికి విచ్చేసిన వివి లక్ష్మీనారాయణ కి స్వాగతం పలుకుతున్న డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి బాలాజీ నర్సింగ్ కాలేజీ అధినేత డాక్టర్ వై ప్రవీణ్ విశ్వం పాఠశాల అధినేత విశ్వనాథరెడ్డి, హైకోర్టు న్యాయవాది ఎన్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పంటపల్లి గ్రామపంచాయతీ 6 వ వార్డుకు జరుగుతున్న ఉప ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. 6 వ వార్డునకు జయదే వపురం కు చెందిన కాంతారావు రెడ్డి ఒక్కడే నామినేషన్ దాఖలు చేయ దంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైనట్లు సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి ,కపిలేశ్వర్ రెడ్డి , బాబు, రాయలసీమ మోహన్ , నాగయ్య పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగులు దినోత్సవం

విశాలాంధ్ర - నారాయణవనం :నారాయణవనం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ధర్షిత్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ నులిపు రుగుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం భాగంగా నారాయణవనం మండలపరిధిలో ఉన్న భీమన చెరువు, పాఠశాల విద్యా ర్థులకు నులిపురుగలు నివారణ కోసం ఆల్బెండో మందు బిళ్ళలు ఇచ్చా రు. పిల్లలందరూ తప్పకుండా చేతులను శుభ్రంగా కడుకోవాల న్నారు మండలములో ఉన్న అన్ని పాఠశాల పిల్లలకు ఆల్బె ండో మాత్రలు వేశామన్నారు .ఈకార్యక్రమంలో జడ్పిటిసి కోనేటిసుమన్‌కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి ఏఎన్ఎంనాగరాణి పిహెచ్‌సి అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉపఎన్నికలకు ముగిసిన నామినేషన్లు

వార్డు సభ్యుల ఎన్నికలకు ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు



విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో పలు పంచాయతీలలో వార్డు సభ్యుల ఉపఎన్నికలకు గురువారంతో నామినేషన్ దాఖలు ప్రక్రియ ముగిసింది.ఇందులో భాగంగానే మండలంలోని ఇరుగుళం పంచాయతీ రెండవ వార్డుకు(జనరల్ కేటగిరికి) వైయస్ ఆర్సీపీ మద్దతుదారురాలు అభ్యర్థిగా బి.వసంత తమ నామినేషన్ పత్రాలను గురువారం దాఖలు చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి మణిబాబు,పంచాయతీ సెక్రటరీలు రమణమూర్తి,ప్రకాష్ బృందం నామినేషన్ను స్వీకరిం చారు.ఎం రఘు నాథ్ రెడ్డి అభ్యర్థి వసంతను బలపరిచారు.అలాగే దాసుకుప్పం పంచాయతీలో మూడవ వార్డు(ఎస్టి మహిళ క్యాటగిరి) టిడిపి మద్దతు దారురాలు అభ్యర్థిగా రవణమ్మ,కృష్ణవేణి తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, ఎం నాగరాజు,ఎల్లయ్య అభ్యర్థులు రవ ణమ్మ, కృష్ణవేణిలను బలపరిచారు.అలాగే మల్లవారిపాలెం తూర్పు పంచాయతీలో ఆరవ వార్డుకు (ఎస్సీ జనరల్) వైఎస్ఆర్సిపికి చెందిన వెట్టి గిరిజ,ఎం శేఖర్ ఇద్దరు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి దాఖలు చేశారు.గత మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు గురువారంతో తెరపడింది.ఆగస్టు 11వ తేదీ నామినేషన్ల పరిశీలన జరగ నుంది .కాగా దాసుకుప్పం పంచాయతీలో మూడవ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు కూడా టిడిపి మద్దతుదారులు కావడం వల్ల ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉంది.అలాగే ఇరుగుళం పంచాయతీ రెండవ వార్డుకు సంబంధించి సింగిల్ నామినేషన్ దాఖలు చేయ డంతో ఇది కూడా ఏకగ్రీవం కావడం లాంఛనమే.దీంతోపాటు మల వారిపాలెం తూర్పు పంచాయతీ ఆరవ వార్డుకు నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు వైఎస్ఆర్సిపి మద్దతు దారులు కావడం వల్ల స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచనల మేరకు దీనిపై ఇప్పటికే వైఎస్ఆర్సిపి స్థానిక ప్రజాప్రతినిధులు రంగంలో దిగి అభ్యర్థులతో మంతనాలు జరుపుతున్నారు.నామినేషన్ ఉపసంహ రణ తర్వాత ఇది కూడా ఏకగ్రీవం అయ్యే అవకాశాలు కనిపిస్తు న్నాయి.నామి నేషన్ దాఖలు ప్రక్రియలో ఇరుగుళం సర్పంచ్ శేఖర్, వైఎస్ఆర్సిపి నేతలు సన్యాసయ్య,టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమశివం,లోకయ్య రెడ్డి,సుబ్రమణ్యంరాజు,తిరుపతి పార్లమెంటు టిడిపి కార్యదర్శి లాంకో వాసు,రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు “మైక్రో ఫైనాన్స్ ”వల

రుణాలు ఇస్తామంటూ పరుగులు తీస్తున్న మైక్రో ఫైనాన్స్ సిబ్బంది

విశాలాంధ్ర- సత్యవేడు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దశాబ్ద క్రితం మైక్రో ఫైనాన్స్ ఆగడాలు తెరపైకి వచ్చి అలజడి రేపిన విషయం తెలిసిందే.అప్పట్లో మైక్రో ఫైనాన్స్ ద్వారా రుణాలు తీసుకున్న మహిళా సంఘం సభ్యులు వాయిదా పద్ధతిలో తిరిగి రుణాలు చెల్లింపుకు సంబంధించి మైక్రో సిబ్బంది వేధింపులకు గురి కావడం అప్పట్లో సంచలనంగా మారింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్పట్లో మైక్రో ఫైనాన్స్ ఆగడాలను సమూలంగా నిర్మూలించడానికి కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది.ఇందులో బాగానే మైక్రో ఫైనాన్స్ సిబ్బంది ఆగడాలపై బాధిత మహిళా సంఘాల సభ్యులు పలువురు సంబంధిత పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడంతో మైక్రో ఫైనాన్స్ లావాదేవీలు నిలిచిపోయి సంబంధిత నిర్వాహకులు తోక ముడిచారు.అయితే మళ్లీ 15 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం సత్యవేడు ప్రాంతంలో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది రుణాలు ఇస్తామంటూ పలువురు మహిళా సంఘం సభ్యులకు వల వేస్తున్నట్టు సమాచారం.ఇప్పటికే మండలంలోని కొన్ని ప్రాంతాల్లో మహిళా సంఘం సభ్యులను కలిసి రుణాలు ఇచ్చే ప్రక్రియ కూడా ప్రారంభం కావడం స్థానికులు పలువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు గుమ్మడిపూడి,పుత్తూరు ప్రాంతాల నుంచి విన్ కేర్,ఎస్ఎల్ఎఫ్ అసరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేర్లతో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది మహిళా సంఘం సభ్యులను కలిసి గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలను ఇస్తున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలోనే ఇప్పటికే సత్యవేడు మండలం పెద్దఈటిపాకం,సత్యవేడు పట్టణం కోమటికుంట, మదనంబేడు,జడేరి పంచాయతీల్లో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వాలి రుణాలు ఇస్తున్నట్టు తెలుస్తోంది.అయితే మైక్రో సిబ్బంది రుణాలు ఇవ్వక ముందు మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేస్తున్నారు. పదిమందితో ఒక గ్రూపు ఏర్పాటు చేసి వారి వద్ద నుంచి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాకు సంబంధించి నకలను సేకరిస్తున్నారు.కొందరు మైక్రో సిబ్బంది మహిళా సంఘాలకు మైక్రో రుణాలు మంజూరు కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలను కూడా తెరిపిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. అయితే మైక్రో ఫైనాన్స్ రుణాలు వల్ల అధిక వడ్డీ చెల్లించే పరిస్థితి మహిళా సంఘాలకు తప్పనిసరి.పదిమంది గ్రూప్ సభ్యులకు 50,000 వేల రూపాయలు రుణం కోసం ప్రాసెసింగ్ పేరుతో 4000 రూపాయలు రూపాయలు పోను మిగిలిన 46 వేలు చెల్లిస్తున్నారు.ఇందుకుగాను ప్రతినెల పదిమంది సభ్యులు 2800 రూపాయలు చొప్పున వాయిదా పద్ధతిలో 25 నెలలు చెల్లించాల్సి ఉంది.ఈ లెక్కన పదిమంది గ్రూప్ సభ్యులు మైక్రో రుణం తీరాలంటే 70 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంది.ఈ రుణానికి దాదాపు నూటికి మూడు రూపాయలు వడ్డీ అవుతున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.ఈ రుణాల చెల్లింపులో కూడా ఒక్కరోజు ఆలస్యమైనా ఫైన్ 500 రూపాయలు వేస్తున్నారు. పైగా ఇప్పటికే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వైయస్సార్ క్రాంతిలో(వెలుగు) దాదాపు అందరు మహిళలు కూడా గ్రూపులుగా ఏర్పడి సంబంధిత బ్యాంకులో లింకేజ్ రుణాలను తీసుకుంటూ చెల్లిస్తున్నారు.అయితే మైక్రో సిబ్బంది మళ్లీ గ్రూప్లో ఉన్నవారిని ఎంచుకొని తిరిగి గ్రూపులుగా ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వడం ఆందోళన కలిగిస్తున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.మైక్రో ఫైనాన్స్ ఆర్థిక వ్యవహారాలపై ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం లోనూ సంబంధిత వైఎస్ఆర్ క్రాంతి పదం ఏపీఎం స్వర్ణలత లేవనెత్తడం జరిగింది.మైక్రో ఫైనాన్స్ ఉచ్చులో పడకుండా అవగాహన కల్పించాలని స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు.కానీ రుణాలు ఇస్తామంటూ పల్లెల వైపు పరుగులు తీస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు ప్రభుత్వ అనుమతి ఉందా? చట్టబద్ధత ఏమాత్రం ఉంది? తదితర అనేకంశాలు తేలాల్సి ఉంది.ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు,వైయస్సార్ క్రాంతి పదం అధికారులు దీనిపై దృష్టి సారించి మైక్రో ఫైనాన్స్ ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న రుణాలు మంజూరు వ్యవహారాలపై సమ గ్రంగా విచారణ చేపట్టి మైక్రో ఉచ్చు నుంచి మహిళా సంఘాలను కాపాడాలని స్థానికులు కోరుతు న్నారు.ఈ మేరకు ఉన్నత అధికారులు కూడా దీనిపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

ముక్కంటి ఆలయంపై అభాండాలు వేయకండి

-ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంపై అభాండాలు వేయకండని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హితవు పలికారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలన భవనంలోని సమావేశపు మందిరంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. తమ ధర్మకర్తల మండలి డమ్మీ కాదన్నారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల ప్రాచుర్యాన్ని పెంపొందిస్తూ... ఆధ్యాత్మిక చింతన పెంపొందిస్తున్న తమను అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆలయం నుంచి ఎలాంటి లబ్ధి పొందడం లేదన్నారు. ఎమ్మెల్యే సైతం ఒక భక్తుడిలా విరాళం అందిస్తున్నారు తప్ప ఇక్కడి నుంచి పైసా కూడా తీసుకోవడం లేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలతో మన క్షేత్ర ఔన్నత్యాన్ని దెబ్బ తీసుకోకూడదనేది ప్రతిపక్ష నాయకుడు గుర్తించాలన్నారు. ఆలయంలో రాహు-కేతు పూజల్లో బ్రాహ్మణులు సంభావన వసూలు చేసుకుంటున్నారని... హిందూ సాంప్రదాయం ప్రకారం దక్షిణ ఇవ్వడం ఆచారమని అది కూడా బలవంతం లేకుండా భక్తులు ఇష్టపూర్వకంగా ఇస్తేనే తీసుకునేలా చేశామన్నారు. ఆలయ పరిధిలోని కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణం ప్రకారం పనులు నిర్వహించేలా చేస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్ నిధులు ఒక రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదన్నారు. ఆలయ ఈవో సీసీ హరి షాడో పెత్తనం వ్యవహారంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. సుధీర్ రెడ్డి ఆరోపణపై ఆలయంలో ప్రమాణానికి వస్తే ధర్మకర్తల మండలి కానీ... ఎమ్మెల్యే కానీ సిద్ధమేనన్నారు. అసంబద్ధ ఆరోప ణలతో మన క్షేత్రంకు అపకీర్తి తెచ్చే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు మున్నా రాయల్, కొండూరు సునీత, రమాప్రభ, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు పాలమంగళం నీలా తదితరులు పాల్గొన్నారు.

శంకరంబాడికి పుష్పాంజలి



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం శంకరంబాడి సుందరాచారి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా (ఆరసం) జిల్లా అధ్యక్షులు యువ శ్రీమురళి మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి, 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు. అతని మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. బ్రాహ్మణోచితములైన కుటుంబ నేపథ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించి, రాష్ట్ర ప్రశస్తిని కొనియాడుతూ రాష్ట్రానికి ఒక రాష్ట్ర గీతాన్ని అందించిన ఘనత శంకరంబాడి సుందరాచారికి దక్కిందన్నారు భుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు. తిరుపతిలో హెూటలు సర్వరుగా పనిచేసాడు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచే సాడు. ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యా యుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడని కొనియాడారు అనంతరం ఉన్నత పాఠశాలలో ప్రార్థనా సమావేశంలో చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు పుష్పాంజలి ఘటించారు. శంకరంబాడి సుందరాచారి సాహితీ ప్రస్థానం గురించి పిల్లలకు వివరించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ బాబు, నాదెండ్ల మురళి ,ప్రసాద్,వేణుగోపాల్,దేవేంద్ర,దాసు, మాధవీలత, లక్ష్మయ్య, మురళీ ప్రసాద్, దీపిక పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి: ఎంఇఒ



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: బడి వీడు పిల్లలు బడిలో ఉండే విధంగా విద్యార్థులపై దృష్టి సాధించాలని మండల మొదటి విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడుల్లో చేర్పించి ఉచిత నిర్బంధ విద్యను అమలు చేసేందుకు 2023-24 విద్యా సంవత్సరానికై బడి బయటి పిల్లల సర్వేకు శ్రీకారంచేపట్టింది. ముగిసింది. 6సం నుంచి 14 సంవత్సరాలు అలాగే 15 నుంచి 19 సంవత్సరాలు కలిగి ఉండి బడికి వెళ్లని వారి గుర్తింపునకు ప్రత్యేక సర్వేను చేప ట్టింది. మండలంలోని కాంపాళ్యం గిరిజన కాలనీలో ఎల్లమ్మ అనే విద్యార్థి ఐదో తరగతి పూర్తి చేసి ఇటువంటి పని పిల్లగా మారింది. విద్యార్థి తల్లిదండ్రులకు విద్య పట్ల సరైన అవగాహన లేకపో వడంతో వారు ఆరోవ తరగతి కి బడిలో చేర్చలేదు. వారికి అవగాహన కల్పించి బడిలో చేర్చడం జరిగింది. 'బడి బయట ఉన్న పిల్లల' వివరాలు గుర్తించి ఆన్‌లైన్ లో (చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్), ప్రబంధ పోర్టల్‌లో నమోదు చేయడంతో జరిగిందన్నారు.

ఏకగ్రీవం దిశగా కమ్మకండగ్ర సర్పంచ్

------ గ్రామ ఉమ్మడి అభ్యర్థిగా కావ్య ------

విశాలాంధ్ర - రామచంద్రాపురం : రామచంద్రాపురం మండలంలోని కమ్మ కండ్రిగ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకర్ల లక్ష్మమ్మ మృతి చెందడంతో ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది . దీంతో గ్రామస్తులంతా ఐకమత్యంతో మృతి చెందిన సర్పంచ్ కుటుంబంలోని వారికే తిరిగి సర్పంచ్ పదవి ఇవ్వటంపై చర్చించారు. ఆనవాయితీ తోపాటు గ్రామంలో ఐకమత్యం కాపాడటంలో భాగంగా మృతి చెందిన సర్పంచ్ కోడలు కె కావ్యను తిరిగి సర్పంచిగా నామినేషన్ వేయించారు. డమ్మీ అభ్యర్థిగా మృతి చెందిన సర్పంచ్ కుమార్తె డి.చంద్రమౌళిని నామినేషన్ దాఖలు చేయించారు. కమ్మ కండ్రిగ పంచాయతీకి సంబంధించిన గ్రామాల ప్రజలు అందరి సహకారంతో ఎలాంటి పోటీ లేకుండా కావ్య ఏకగ్రీవం అవదాని మార్గం ఏర్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికల అధికారి రవిశేఖర్ రెడ్డికి నామినేషన్ అందజేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసినట్లు తెలిపారు. నేడు వేసిన నామినేషన్లను పరిశీలన చేయనున్నట్లు చెప్పారు. సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయినట్లు ప్రకటించడం ఇక లాంచనమే.ఈ కార్యక్రమంలో గ్రామంలోని వారందరూ వర్గాలకు పార్టీలకు పాల్గొని సర్పంచ్ అభ్యర్థిని బలపరిచారు. ఎలాంటి పోటీ లేకుండా పంచాయతీలోని గ్రామాలలో ఉన్న పెద్దలందరూ ఏకగ్రీవం కావటానికి సహాయ సహకారాలు అందించారని, వారందరికీ తమ కుటుంబం ఎంతో రుణపడి ఉంటుందని సర్పంచ్ కుటుంబీకులు తెలిపారు.

వీధి దీపాలను వేయించిన సర్పంచ్

విశాలాంధ్ర - నారాయణవనం :నారాయణవనం మండల పరిధిలో ఉన్న సముదాయం గ్రామంలో మరమ్మతుకు గురైన వీధిలైట్లను తొలగించి సర్పంచ్ సుబ్రహ్మణ్య రెడ్డి కొత్తగా 20 ఎల్ఈడి బల్బులను అమర్చడ ంతో గ్రామ ప్రజలు సంతోషంతో చార్పచ్ ని గ్రామానికి వెలుగునించిన సూర్యాదు సుబ్రహ్మణ్యం రెడ్డి ఆయనను మళ్ళీ చార్పంచిగా గెలిపించుకోవాలన్నారు.

పెన్నలపాడు సర్పంచ్ పదవికి నాలుగు నామినేషన్లు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెన్నలపాడు సర్పంచ్ పదవికి చివరి రోజైన గురువారం నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. కొన్నలికి చెందిన రామచంద్రనాయుడు భార్య పి.విజయ, పెన్నలపాడుకు చెందిన ఎం.సుబ్రహ్మణ్యం భార్య ఎం.రాజమ్మ అనే వారు తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వీరి వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, పాల సరఫరా సంఘం మాజీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు పాల్గొన్నారు. ఇక పెన్నలపాడుకు చెందిన భాస్కరనాయుడు భార్య పి.రేవతి, రాధాకృష్ణమనాయుడు భార్య సి.మోహనమ్మ వైసీపీ సానుభూతి పరులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వీరి వెంట వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు తదిత రులు పాల్గొన్నారు. ఈ నలుగురు అభ్యర్థులు రెండు సెట్లు వంతున ఎనిమిది నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి రాఘవేంద్రరావు తెలిపారు. కాగా నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐలు మల్లిఖార్జున, విక్రమ్, ఎస్ఐ రాఘవేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియను శ్రీకాళహస్తి డీయస్పీ భీమారావు పరిశీలించారు.